వర్షం మెల్లగా కురుస్తోంది. కారిడార్‌లో రైలింగ్‌కి ఆనుకొని నిలబడి 'అమ్మో! ఇప్పుడెలా ఇంటికి వెళ్ళటం' అనుకొంటూ రిసెప్షన్ కౌంటర్ గోడకి ఉన్న గడియారం వేపు తొంగి చూసింది వైష్ణవి.

ఎనిమిదిన్నర అవుతోంది.

వారం రోజులుగా ఆఫీసులో పని ఎక్కువగా ఉండి రోజూ ఎనిమిది గంటల తరువాతే ఇంటికి బయలుదేరటం, బస్సులు పట్టుకొని ఇల్లు చేరేసరికి తొమ్మిది దాటుతోంది. ఏ రోజూ వైష్ణవి ఇంటికి ఎలా చేరుకోవటం అని బెంగపడలేదు. భయపడనూ లేదు. కానీ, ఈ రోజు వర్షం ఆమెని భయపెడుతుంటే ఉన్న చోటనే నిలబడిపోయింది.

ఈ వర్షంలో బస్టాపు వరకు ఎలా వెళ్ళటం? బస్సులు ఈ వర్షంలో తిరుగుతాయా? వచ్చినా బాగ రద్దీగా ఉంటాయా?

"మీరింకా వెళ్ళలేదా" వినిపిస్తే వెనక్కి చూసింది.

మార్కెటింగ్ మేనేజర్ మోహన్.

"వర్షం వస్తుంటే."

"ఈ మాత్రం వర్షానికే ఆగిపోతారా."

"వర్షమంటే భయం."

"ఎక్కడ? ఎవరు నేర్పిస్తారు" అడిగింది వైష్ణవి.

"మీ ఇంట్లో నేర్పించడానికి ఎవ్వరూ లేరా."

"ఇక్కడ నేనొక్కదాన్నే ఉంటున్నాను."

"వో. ఐ సీ. మీరు మ్యారీడ్ కదా. అతను ఇక్కడ ఉండరా."

"నేను అతన్ని వదిలేశాను." చాలా మామూలుగా ఆమె అంటే, అంతకంటే సాధారణంగా "వో. ఐ సీ" అన్నాడతను.

"మీకు వర్షమన్నా ఉరుములన్నా పాములన్నా భయమైనా వర్లేదు. జీవితం అంటే భయం లేదుగా. గుడ్. మీరు డ్రైవింగ్ తప్పకుండా నేర్చుకోవాలి" అంటూ పంజాగుట్టా బస్టాప్ దగ్గర కారు ఆపాడు.


కారు డోర్ ఎలా వేయాలో తెలియక ఆమె తికమక పడుతుంటే అతను తీసి "గుడ్ నైట్" అని చెప్పి వెళ్ళిపోయాడు.

అయ్యో థ్యాంక్స్ చెప్పలేదే అనుకొంది వైష్ణవి బస్సు ఎక్కుతూ.

తరువాత ఆలోచిస్తుంటే మోహన్ చెప్పినట్టు డ్రైవింగ్ నేర్చుకుంటే సమయం వృథా కాదని, ఎక్కువ శ్రమపడనక్కర్లేదనిపించింది వైష్ణవికి.

ఆలోచించి చివరికి బండి నేర్చుకోవాలని నిశ్చయించుకొని, మోహన్ దగ్గరికి వెళ్ళి "బండి నేర్చుకోవాలని ఉంది. ఎవరైనా నేర్పించేవాళ్ళున్నారా. ప్రస్తుతానికి బండి కొనటానికి డబ్బు కూడా లేదు. ఎవరైనా లోన్ ఇస్తారా? నెలనెలా జీతం రాగానే కడతాను" అంది.

"బండి నేనైనా, మా చెల్లెలైనా నేర్పిస్తాం. లోన్ విషయం కనుక్కొని చెపుతాను. పోనీ వెంటనే ఇబ్బందిగా ఉంటే ఓ ఆరు నెలలు ఆగండి. అప్పటికి మీ ప్రొబేషన్ పూర్తవుతుందిగా. మన ఆఫీసులోనే



● కుప్పిలి పద్మ ● చిత్రాలు: ఎ. ఆంజనేయులు

"వో. ఐసీ" అని ఆగి, "రండి" అంటూ అతను లిఫ్ట్ వేపు వెళ్ళాడు. అతను తలుపు తెరిచాడు. అతని వెనకే ఆమె లిఫ్ట్‌లోకి వెళ్ళింది. సెల్లార్‌లో లిఫ్ట్ ఆగింది. ఇద్దరూ బయటికి వచ్చారు. పార్కింగ్ ప్లేస్‌లో ఉన్న తన కారు తీసుకొని "రండి" అన్నాడు.

ఆమె వెనక డోర్ దగ్గరికి నడిచింది. అతను ముందు డోర్ తీసి రమ్మన్నాడు.

అతనేమో మేనేజరు. తనేమో జి.యమ్.పి.ఎ. అతని ఉద్యోగం కంటే తనది చిన్నది. అతనితో సమానంగా కూర్చుని వెళ్ళటం ఏం బాగుంటుంది? అతనేం అనుకుంటాడో అనుకొంటూ "వర్లేదు సార్. వెనక కూర్చుంటాను." నమ్రతగా అంది వైష్ణవి. "ఎందుకని" అయోమయంగా అడిగాడు.

"మీరేమో పెద్ద మేనేజరు కదా. నేనేమో చిన్న ఉద్యోగస్థురాలిని. మీతో సమానంగా కూర్చోవటం బాగుండదేమో...." అంది వైష్ణవి.

"ఎవరికి బాగుండదు."

"బాగుండదు అంటే మిమ్మల్ని తక్కువ చేసినట్టు ఉంటుందేమోనని" అంది వైష్ణవి.

వస్తున్న నవ్వుని ఆపుకుంటూ "మీరు వెనక కూర్చుని నేను డ్రైవింగ్ సీట్లో కూర్చుంటే నన్ను డ్రైవర్ అనుకునే ప్రమాదం ఉంది" అన్నాడు మోహన్.

"వో సారీ" అంటూ చప్పున అతని పక్కన కూర్చుంది.

"సారీ సర్. నాకు ఈ కారు మర్యాదలు అవీ తెలియవు. సిటీకి కొత్తకదా" అంది నొచ్చుకుంటూ.

"అరే ఎందుకంతలా నొచ్చుకుంటారు. అయినా ముందు మీరు ఉద్యోగాలలో ఎక్కువా తక్కువా ఆలోచనని మర్చిపొండి. ఒకే చోట పని చేసే వాళ్ళంతా స్నేహితుల్లా ఉండాలి. సరే కానీ,మిమ్మల్ని ఎక్కడ వదలను" అడిగాడు మోహన్.

"ఏదైనా బస్టాప్‌లో వదలండి" అంది వైష్ణవి.

"మీరు ఎక్కడ ఉంటున్నారు."

"ఎస్.ఆర్. నగర్."

"పంజాగుట్ట బస్టాప్‌లో ఆపనా" అడిగాడు. "ఆఁ."

"రోజూ ఆలస్యం అవుతుందా."

"జి.యమ్. అవుటాఫ్ స్టేషన్ అయితే ఆలస్యం అవ్వదు" అంది.

"మీరు ఓ చిన్న బండి ఏదైనా తీసుకోపోయారా? ఆలస్యం అయినా బస్సుల గురించి బెంగ ఉండదు. శ్రమా తప్పుతుంది. సమయమూ వృథా కాదు." ముందు నుంచి వెనక నుంచి వేలాడిపోతున్న జనంతో దూసుకుపోతున్న బస్సులని, జనంతో కిటకిటలాడుతున్న బస్టాప్స్‌ని చూస్తూ అన్నాడు మోహన్.

"డ్రైవింగా... ఈ రష్‌లోనా... అమ్మో..." భయంగా అంది వైష్ణవి.

"వర్షం అంటే భయం. డ్రైవింగ్ అంటే భయం. ఇంకా ఏమంటే భయం."

"ఉరుములు, మెరుపులు, గాలి దుమారం, పాములు." చెప్పింది వైష్ణవి.

"అవి ఏవీ మీకు ఈ సిటీలో ఎక్కువగా కనిపించవ్. వినిపించవ్. అలా ప్రతి దానికి భయపడకూడదు. డ్రైవింగ్ నేర్చుకోండి" అన్నాడు మోహన్.

మీకు వెహికల్ లోన్ వస్తుంది కదా" అన్నాడు మోహన్.

"నిజమే కానీ, నేను బి.కామ్ ఎగ్జామ్స్ ఈ ఇయర్‌లో మొత్తం సింగిల్ సిటింగ్‌లో రాసేద్దామనుకుంటున్నాను. ఉదయమే ట్యూషన్‌కి వెళ్ళాలి. అక్కడ నుంచి ఆఫీసుకి రావాలి. బస్సుల్లో అయితే కష్టం. టైమ్ సరిపోదు" అంది వైష్ణవి.

"మీ క్వాలిఫికేషన్ ఏమిటి."

"ఇంటర్‌మీడియట్ పరీక్షలు రాయగానే చలపతికి ఇచ్చి పెళ్ళి చేసేశారు. తరువాత రెండేళ్ళు ఇంట్లోనే అంట్లు తోముకుంటూ ఉన్నాను. అతన్నుంచి నేను వచ్చేశాక మా చెల్లాయి దగ్గర ఉండి టైప్, షార్ట్‌హేండ్ నేర్చుకున్నాను. మా చెల్లాయి తెలిసిన వాళ్ళద్వారా ఇదిగో ఈ ఉద్యోగం వేయించింది. ఇక్కడికి వచ్చాక ఇ.డి.పి మేనేజర్‌గారు డాటా ఎంట్రీ నేర్పించారు. అలాగే లెటర్స్ అవీ వర్డ్‌స్టార్‌లో చేయటం నేర్పించారు. కాస్త డిగ్రీ అయితే బాగుంటుందని బి.కాం పూర్తి చెయ్యాలనుకుంటున్నాను" అంది వైష్ణవి.

మోహన్ కాసేపు ఆలోచించి "ఈ ఆదివారం మీరు పెరేడ్‌గ్రౌండ్స్‌కి రండి. నాకు వీలైతే నేను, లేకపోతే నా చెల్లెలు లావణ్యో మీకు డ్రైవింగ్ నేర్పిస్తాం" అన్నాడు.

"థ్యాంక్‌యూ. మరి లోన్."

"ముందు బండి నేర్చుకుంటుండండి. లోన్ విషయం కనుక్కుందాం" అన్నాడు మోహన్.

"థ్యాంక్‌యూ" అని వెళ్ళబోతూ టేబిల్‌పై పుస్తకాలని చూస్తూ "మీరు పుస్తకాలు చదువుతారా." అడిగింది వైష్ణవి.

"ఆఁ. ఏం మీరూ చదువుతారా."

"చాలా ఇష్టం. మీ అభిమాన రచయిత ఎవరండి." అడిగింది.


"కొ.కు. మీకు."

"చలంగారు. భలే. అసలు ఈ ఆఫీసులో తెలుగు వచ్చినవాళ్ళే తక్కువ. వచ్చిన కొద్దిమందిలో ఎవ్వరికీ పుస్తకాలపై ఆసక్తి లేదు. మీరింత పెద్ద పొజిషన్‌లో ఉండి పుస్తకాలు చదవటం నిజంగా గ్రేట్. వస్తానండి" అంటూ తన డిపార్ట్‌మెంట్‌కి వెళ్ళిపోయింది వైష్ణవి.

రెండు ఆదివారాలు గడిచాయి. ఒకవారం లావణ్య, మరో వారం మోహన్ వైష్ణవికి డ్రైవింగ్ నేర్పించారు.

లావణ్యని చూస్తుంటే వైష్ణవికి ఎంతో ఆశ్చర్యంగా, సంబరంగా అనిపించేది. ఏ.సి.యస్ చేస్తున్న లావణ్య బాబ్డ్ హెయిర్, జీన్స్‌తో వేగంగా డ్రైవ్ చేస్తుంటే

**ఈ రోజు వర్షం ఆమెని భయపెడుతుం**



కన్నార్పకుండా చూసేది వైష్ణవి. లావణ్య స్నేహితురాలు కైనటిక్ హోండా కొనుక్కుని ఇంతకు ముందున్న సన్నీని అమ్మేస్తుంటే కాస్త తక్కువ ధరకి వాయిదాల పద్ధతిలో డబ్బులు ఇచ్చేట్టు ఏర్పాటు చేసి ఆ బండిని వైష్ణవికి ఇప్పించారు లావణ్య, మోహన్.

వైష్ణవికి ఇంగ్లీష్ రాయటం, చదవటం వచ్చు కానీ, ధారాళంగా మాట్లాడలేక పోవటం మోహన్ గమనించి ఇంగ్లీషులో మాట్లాడటం ఆమెతో ప్రాక్టీసు చేయించేవాడు.

ఎం.బి.ఎలో మంచి ర్యాంక్ సంపాదించి మార్కెటింగ్‌లో బోల్డంత ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తున్నా ఏ విధమైన అహం లేకుండా అందరితో స్నేహంగా కలిసిపోయి తిరిగే మోహన్ని చూస్తుంటే వైష్ణవికి ముచ్చటగా అనిపించేది.

"అబ్బాయిలంటే ఇలా ఉండాలి" అనుకుంటుండేది.

వైష్ణవి పని ముగించుకొని ఇంటికి బయలుదేరుతుంటే ఇంటర్‌కమ్ వెలిగింది. వైష్ణవి రిసీవర్ లిఫ్ట్ చేసింది.

"హాయ్ః వైష్ణవి. బిజీనా." అడిగాడు మోహన్.

"లేదు. ఇంటికి బయలుదేరుతున్నాను" అంది.

"సిటీ సెంట్రల్ లైబ్రరీలో మీటింగ్ ఉంది. వస్తారా." అడిగాడు మోహన్.

"ఏ మీటింగ్."

"పుస్తకావిష్కరణ."

"వస్తాను."

అతను తన కారులోను, ఆమె తన సన్నీపై లైబ్రరీకి వెళ్ళారు.

మీటింగ్‌కి వచ్చిన వాళ్ళలో మోహన్‌కి చాలామంది పరిచయస్థులున్నారు. ఆ రచయితలని, విమర్శకులని, సాహితీ మిత్రులని వైష్ణవికి పరిచయం చేశాడు మోహన్.

మీటింగ్ అయ్యాక సుధా హోటల్లో కాఫీ, తిరిగి అంతా కబుర్లు, బుల్లి బుల్లి మీటింగ్స్ పూర్తి అయి వైష్ణవి ఇంటికి చేరేసరికి రాత్రి పది అయింది.

గది తలుపు తీయబోతూ వైష్ణవి ఆగిపోయింది. చీకట్లో మెట్లపై ఎవరో కూర్చుని ఉన్నారు. "ఎవరూ." అడిగింది వైష్ణవి.

"మేమే."

వైష్ణవి తలుపు తీస్తూ చప్పున లైట్ వేసింది. తల్లి, తండ్రి, అన్న.

"అమ్మా, మీరా? ఎప్పుడొచ్చారు? వస్తున్నట్టు రాయక పోయారా? స్టేషన్‌కి వచ్చేదాన్నిగా" అంది వైష్ణవి.

"అనుకోకుండా బయలుదేరాం. అనసూయ పిన్ని కొడుకు పెళ్ళి. రాకపోతే బాగుండదని చివరి నిమిషంలో బయలుదేరాం. నువ్వేంటి ఊర్లో ఉండి పెళ్ళికి రాలేదు. వచ్చిన బంధువులంతా తలా ఓ మాట అన్నారు. అయినా నువ్వేంటి ఈ అర్ధరాత్రి వరకు కొంపకు చేరకపోవటం. రోజూ ఇంతేనా." గదిలోకి వస్తూ వైష్ణవిని దులిపేసింది పార్వతి.

వైష్ణవి జవాబు చెప్పలేదు. తండ్రి చూస్తున్న తీక్షణమైన చూపులు, అన్నయ్య అసహ్యపు చూపులు ఆమెకి చికాకుని తెప్పించాయి.

"పెళ్ళికి రాలేదేం. అసలు నువ్వు బంధువుల ఇళ్ళకే పోవంట. ఏం." కోపంగా అడిగాడు నిరంజనం.

అన్న మాటలకి ఆమె జవాబు చెప్పలేదు.

బంధువులు అంటూ తల్లితండ్రి ఇచ్చిన అడ్రస్‌లు పట్టుకొని నగరంలో ఈ మూల నుంచి ఆ మూలకి తిరిగి, వాళ్ళతో పరిచయాలు, బంధుత్వాలు పెంచు కోవటం లాంటి తెలివితక్కువ పనులేవీ చేయలేదు వైష్ణవి. బంధుత్వాలకి పోతే అతి చనువుకి పోయి తనపై అధికారం చలాయించటం మొదలుపెట్టొచ్చనే భయం ఆమెకి ఉంది.

తన క్వాలిఫికేషన్ పెంచుకోడానికి, తనకి ఇష్టమైన పుస్తకాలు చదువుకోవటం, ఆఫీసు పని, మోహన్, లావణ్యల స్నేహం, గంటకో టీ తాగటం, వేళా పాళా లేని తిండికి, దుమ్ము, ధూళి, పట్టించుకోని తనానికి మొత్తానికి నగర జీవితానికి అలవాటు పడిపోయిన వైష్ణవికి ఇప్పుడు "పెళ్ళికి రాలేదేం, బంధువుల ఇంటికి పోలేదేం" అనే ప్రశ్నలే విసుగ్గా అనిపిస్తుంటే, "ఆ బట్టలేంటి? ఆ పెదాలకి ఆ రంగేంటి? ఆ బండిపై ప్రయాణమేంటి." కోపంగా అరిచే నిరంజనం అరుపులు మరింత విసుగుని కలిగించాయి.

"ఎప్పుడూ చీరలేనా. బండిపై ప్రయాణం కదా సల్వార్స్ బాగుంటాయి" అన్నాడోరోజు మోహన్.

"నాకు ఇష్టమే. ప్రస్తుతం కొనటం కష్టం. తర్వాత కొంటానులే. బండి అప్పు తీరాక" అంది వైష్ణవి.

"నీ చీరల్నే సల్వార్స్‌గా కుట్టొచ్చు. నాకు నీ చీరలు ఇవ్వు. కుట్టిస్తాను" అని లావణ్య రెండు చీరలని రెండు సల్వార్ కమీజ్‌లుగా కుట్టి వైష్ణవికి ఇచ్చింది.

అప్పటి నుంచి వైష్ణవి సల్వార్స్ అప్పుడప్పుడు వేసుకుంటుంది.

"వైష్ణవీ! బావగారితో నర్దుకుపోకుండా వంతాలకి పోయి బయటికి వచ్చి నగం పరువు తీశావ్. ఇప్పుడు చూస్తే ఇలా బరితెగించినట్టు తిరుగుతున్నావ్. మా పరువేం కావాలి? కుదురుగా ఉంటే ఉండు. లేదా ఇంటికి నడు. నిన్ను ఆ మాత్రం పోషించుకోలేమనుకోకు." కఠినంగా అన్నాడు నిరంజనం.

'అన్నయ్య ఇంతకంటే దివ్యంగా ఏరోజు మాట్లాడాడులె' అనుకొంది వైష్ణవి. అతనితో వాదనకి దిగటమూ దండగే అని వైష్ణవి అనుకొంటూ "మీరు తిన్నారా" అని అడిగింది.

"ఆః. తినే ఏడుగంటలకి బయలుదేరాం" అంది పార్వతి.

వైష్ణవి ఉదయం వండిందే కాస్త వెచ్చ చేసుకొని తింది.

వైష్ణవి పక్కలు వేస్తుంటే "వైదేహికి మంచి సంబంధం వచ్చింది. అదేమో పెళ్ళి చేసుకోను పొమ్మంటుంది. నువ్వు దానికి కాస్త నచ్చచెప్పు" అన్నాడు మురారి.

**ఉన్న చోటనే నిలబడిపోయింది.**

"చెల్లాయి దగ్గరకి వెళ్ళారా." తండ్రిని అడిగింది వైష్ణవి.

"ఆఁ. మొన్న నాన్న అన్నయ్య వెళ్ళొచ్చారు. అదేంటో పేరుకి బ్యాంక్ ఆఫీసరూ. ఎప్పుడూ పనేనంట. వీళ్ళతో ఓ అరగంట మాట్లాడి నాకు పెళ్ళి చేసుకోవాలని లేదని చెప్పింది" అంది పార్వతి.

చెల్లెలు ప్రసక్తి రాగానే వైష్ణవి కళ్ళు ఆనందంతో చెమర్చాయి.

'ఎవ్వరినీ లెక్కచేయకుండా తన ఇష్టానికి అనుగుణంగా జీవితాన్ని నిర్మించుకోడానికి, ఓ పునాదిని ఇవ్వడానికి తనకి అండగా నిలిచిన చెల్లాయి ఏ నిర్ణయమైనా ఆలోచించే తీసుకుంటుంది. అనవసరంగా వీళ్ళంతా పెళ్ళి పెళ్ళని వైదేహిని విసిగిస్తున్నారు' అనుకొంది వైష్ణవి.

వాళ్ళు మాట్లాడుతూనే ఉన్నారు. వైష్ణవి నిద్రలోకి జారుకొంది.

తెలతెలవారుతుండగా వైష్ణవికి మెలకువ వచ్చింది. త్వరత్వరగా పనులు ముగించి ట్యూషన్‌కి బయలుదేరుతుంటే "అప్పుడే ఎక్కడికి" అడిగాడు మురారి.

"ట్యూషన్‌కి నాన్నా." చెప్పింది.

"మేం ఉన్నామని కూడా లేకుండా ట్యూషన్‌కి పోతావా? బోడి చదువులు. బోడి ఉద్యోగం." కసిరాడు నిరంజనం.

'పాపం వదినా, పిల్లలూ ఈ కోపిష్టివాడితో ఎలా పడుతున్నారో అనుకొంది వైష్ణవి.



"లేవండి నాన్న. వెళ్ళిపోదాం. ఈ ఆడాళ్ళకి సంపాదన చేతికి వస్తే కళ్ళు నెత్తికి వస్తాయి. అమ్మా బయలుదేరు" అన్నాడు నిరంజనం.

"అరే ఇప్పుడేం అయిందని. అంత కోపం." మెల్లగా అంది వైష్ణవి.

"ఇంతకంటే అవమానం ఏం కావాలి. అంత దూరం నుంచి వస్తే ఇలాగేనా ప్రవర్తించేది. నువ్వు ఈ ఉద్యోగం మాని అక్కడికి వస్తే రా. లేదా ఇక్కడే ఏడు. అంతా నీ గురించి, వైదేహి గురించి రకరకాలుగా చెప్పుకుంటున్నారు. నువ్వు ఎవడితోనో సంగీత్‌లో పిన్నిగారి అల్లుడికి కనిపించావంట. ఒకసారి మ్యూజియంలో మావయ్యగారికి కనిపించావంట. తలెత్తుకోకుండా ఛస్తున్నాం. ఈ బతుకు కోసమే బావగారిని వదిలి వచ్చేశావా." హేళనగా అడిగాడు నిరంజనం.

"ఏమిటి ఊరికే నోరు పారేసుకుంటున్నావ్. బుద్ధి ఉన్న వాడెవడేనా ఏ చెల్లెలికైనా అలాంటి మొగుడితో కాపురం చేయమని చెపుతారా! చదువుకుంటాం అప్పుడే పెళ్ళొద్దంటే మెడలు వంచి పెళ్ళి చేశారు. ఏం నేనేమైనా నరదాగా బయటకి వచ్చానా? అవును. నాకు మగ స్నేహితులు ఉన్నారు. మంచివాళ్ళు. నాకు వాళ్ళ స్నేహం నచ్చింది. సినిమాలకి పోతాను. మ్యూజియంకి వెళతాను. నా ఇష్టం. ఆ చెప్పిన వెధవలు వేసే వేషాలు ఎవడికి తెలియవు." గట్టిగా అనేసింది వైష్ణవి.

"ఏమిటి వాగుతున్నావ్. బుద్ధిలేకుండా." నిరంజనం గట్టిగా అరుస్తుంటే ఇంటిగలాయన వచ్చి "ఏంటి ఆ గోల. మాకు డిస్టబెన్స్‌గా ఉంది. ఇలా అయితే ఇల్లు ఖాళీ చేయాల్సి వస్తుంది" అన్నాడు.

'ఇల్లు ఖాళీ చేయటం. బాప్‌రే. ఈ మహానగరంలో ఒంటరి ఆడపిల్లకి ఇల్లు దొరకటం ఎంత కష్టమో అనుభవించిన వాళ్ళకే తెలుస్తుంది' అనుకొంటూ "మీ అందరికి ఓ నమస్కారం. నన్నిలా బతకనివ్వండి. ఏమైనా మాట్లాడాలనుకుంటే నేను ఇంటికి వచ్చినప్పుడు మాట్లాడండి" అంది వైష్ణవి.

"నడండి." తల్లి తండ్రిని తొందర చేసి నిరంజనం బయటికి వచ్చాడు.

తల్లి కన్నీళ్ళు, తండ్రి కాఠిన్యం, అన్న మూర్ఖత్వం- వైష్ణవి మనను అంతా చేదుగా అయిపోయింది. ట్యూషన్‌కి ఆలస్యంగా వెళ్ళింది. ఆఫీసులో పని కుదురుగా చేయలేకపోయింది.

వాడిపోయిన ముఖంతో ఉన్న వైష్ణవిని చూసి మోహన్ ఏదో జరిగిందని గ్రహించాడు.

"సాయంత్రం ఇంటికి రండి" అన్నాడు.

వైష్ణవి "ఊఁ" అంది.

మోహన్ తల్లితండ్రులు ఇదే ఊర్లో ఉన్నా ఎవ్వరూ ఎవ్వరితో కలసిఉండరు. మోహన్ బంజారహిల్స్‌లో ఓ ఫ్లాట్‌లో ఉంటున్నాడు. లావణ్యా హాస్టల్లో, తల్లితండ్రులు సిటీకి ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉంటున్నారు.

మోహన్ ఇంటికి అప్పుడప్పుడు వచ్చి వెళ్ళటం వైష్ణవికి అలవాటే. వచ్చిన ప్రతిసారి శుభ్రంగా, ఆహ్లాదంగా ఉన్న అతని ఇంటిని చూసి ముచ్చటపడటమూ మామూలే.

ఆ రోజు ఎప్పటిలా వైష్ణవి వాజ్‌లో పువ్వుల వాసనా చూడలేదు. కొత్త పుస్తకాలు ఏమొచ్చాయని ఆరా తీయలేదు. హరిప్రసాద్ చౌరాసియా ఫ్లూట్ వినిపించమని అడగలేదు. పరధ్యానంగా సోఫాలో కూర్చుంది.

వైష్ణవికి టీ ఇస్తూ "ఏమయింది" అని అడిగాడు.

వైష్ణవి వేడి వేడి టీ వేపు చూస్తూ "రాత్రి అమ్మా, నాన్న, అన్నయ్య వచ్చారు. అర్ధరాత్రివరకు తిరుగుళ్ళు ఏంటని, నా కట్టూ, బొట్టూ అన్నిటి గురించి కోప్పడ్డారు" అంది.

"పెద్ద వాళ్ళుగా. అంతా ఒకేసారి ఒకేలా మార్పుని ఒప్పుకోలేరు. లావణ్య స్వేచ్ఛా జీవితాన్ని అమ్మ, నాన్న అర్థం చేసుకోడానికి కారణం ఇప్పుడు మీరంతా చేరుకోవాలని ప్రయత్నిస్తున్న జీవితాన్ని అమ్మ ఆ కాలంలోనే అందుకోవాలని ప్రయత్నించింది. అందుకే లావణ్యని, నన్ను అర్థం చేసుకోగలిగింది. నాన్నా అంతే. మీ వాళ్ళకి ఇవి కొత్తగానే ఉంటాయి. దానికే ఇంతలా మనసు కష్టపెట్టుకుంటే ఎలా." మృదువుగా అన్నాడు మోహన్.

"బట్టలకో, లిప్‌స్టిక్ కోసమో బాధ కాదు. వీళ్ళకి ఎన్నాళ్ళయినా చలపతిని నేను వదిలి రావటం పొరపాటుగానే కనిపిస్తుంది. పాపం అమ్మ నాకు, మా నాన్న అన్నయ్యలకి మధ్య నలిగిపోతోంది. దానికి తోడు ఈ బంధువుల మూక గోల. నేను చేసిందాంట్లో పొరపాటేం ఉంది" అంది వైష్ణవి.

"అసలు నువ్వు ఎందుకు వచ్చేశావో నాకు తెలియదుగా" అన్నాడు మోహన్.

టీ మెల్లగా తాగుతూ "చలపతి ఎం.ఎ చదివాడు. మంచి ఉద్యోగమూ ఉంది. మా పెళ్ళయిన మూడు నెలల నుంచే 'ఏమైనా విశేషమా' అని అంతా అడిగేవాళ్ళు. ఆ విశేషం సంవత్సరం అయినా ఏం లేకుండా పోయింది. చలపతి, చలపతి ఇంట్లో వాళ్ళంతా నాతో పూజలు చేయించారు. నోములు నోయించారు. పిల్లలు పుట్టలేదు. డాక్టర్ దగ్గరకి పోదామంటే 'ఇదేమైనా రోగమా' అంటూ నాపై ఇంతెత్తున లేచేవాడు. వాళ్ళ అమ్మగారు ఒప్పుకునేవారు కాదు. ఆవిడంతా ఏం చదువుకోలేదు. ఆమెకి తన ఇల్లు, పిల్లలు తప్పా మరో ప్రపంచం తెలియదు. చదువుకున్న ఈ చలపతి మూర్ఖత్వం ఏంటో నాకు అర్థం అయ్యేది కాదు. చలపతికి ఆడవాళ్ళు చదువుకోవటం పెద్దగా ఇష్టం ఉండదు. వైదేహి గురించి ఎప్పుడూ నా దగ్గర ఏదో ఒకటి అంటుండేవాడు. అటువంటి చలపతి ఓ రోజు పిల్లల కోసం మళ్ళీ పెళ్ళి చేసుకుంటాను. బయట వాళ్ళయితే నీకు కష్టం. వైదేహిని చేసుకుంటే నాకు పిల్లలూ పుడతారు. మీ ఇద్దరూ కలసి మెలసి ఉండొచ్చు అని మొదలెట్టాడు. వద్దనడాలు, ఏడుపులు, కోపాలు రెండు నెలలు గడిచాయి. ఈ ప్రపోజల్‌కి అటు ఇటూ అంతా ఒప్పుకున్నారు. కట్నం ఇచ్చి వైదేహి పెళ్ళి చేయలేని స్థితిలో ఉన్నాం, కనీసం కట్నం లేకుండా పెళ్ళి అవుతుంది. వైదేహిని ఇవ్వనన్నంత మాత్రాన అతను చేసుకోవాలనుకున్నప్పుడు ఎవరో ఒక అమ్మాయిని చేసుకోకమానడు. బయట అమ్మాయి అయితే నీ పరిస్థితి ఎలా ఉంటుందో? వైదేహి అయితే మీరిద్దరూ సర్దుకుపోవచ్చని మా ఇంట్లోవాళ్ళ వాదన. కానీ, ఏ వాదనకీ నేనూ వైదేహి ఒప్పుకోలేదు. అతనితో కలసి ఉండటం నాకు ఇష్టం లేదని

**లావణ్యని చూస్తుంటే వైష్ణవికి ఎంతో**

చెప్పి నేను బయటకి వచ్చేశాను. వైదేహి అప్పటికే చిన్న ఉద్యోగం చేస్తూ చదువుకుంటోంది. తనే నాకు అండగా నిలిచింది'' అంది వైష్ణవి.

''డైవోర్స్ తీసుకున్నారా.''

''ఆఁ. ఇప్పుడు చెప్పండి మోహన్ న్యాయం! ఇంత జరిగేక కూడా నాదే పొరపాటని మాట్లాడుతున్నారు'' అంది వైష్ణవి.

''డైవోర్స్ ఎలా ఇచ్చారు. మెడికల్ టెస్ట్ లేకుండా. '' అడిగాడు మోహన్.

''అతను ముందు డైవోర్స్‌కి ఒప్పుకోలేదు. నేనే కావాలని పట్టు పట్టాను. వైదేహి స్నేహితురాలుకు తెలిసిన లాయర్ నా తరపున నిలబడ్డారు. మెడికల్ చెకప్ తప్పలేదు. ఇద్దరిలో లోపం లేదని చెప్పారు. తిరిగి చలపతి కలసి ఉండడానికి ఒప్పుకున్నాడు. కానీ, పిల్లలు పుట్టనంత మాత్రాన మరో పెళ్ళి చేసుకుంటానని, లోపం లేదని తిరిగి ఉంటానని అనే చలపతి మాటలు నిజంగా నాకు అతనిపై చెప్పరాని అసహ్యాన్ని కలిగించాయి. నేను తనతో కలసి ఉండనని చెప్పేశాను. ఆ లాయరమ్మకి నా బాధ అర్థం అయింది. చివరివరకు పోరాడి డైవోర్స్ ఇప్పించగలిగారు'' అంది వైష్ణవి.

అతనికి వైష్ణవిని చూస్తుంటే చెప్పలేనంత ఆశ్చర్యమూ, ఆనందమూ కలిగాయి.

ఆమెకి దగ్గరగా వచ్చి ''కంగ్రాట్స్ మైడియర్ వైష్ణవి'' అంటూ ఆమె రెండు చేతులని తన చేతుల్లోకి తీసుకున్నాడు.

''థ్యాంక్‌యూ'' అందామె.

కాసేపు కూర్చుని కాస్త తేలికపడిన మనసుతో ఇంటికి బయలుదేరింది వైష్ణవి.

*  *  *

వైష్ణవి రిజల్ట్స్ వచ్చాయి. సెకండ్ క్లాస్ వచ్చింది. ఎం.కామ్ చేస్తానంటే లావణ్య ఏ.సి.యస్ చేస్తే మంచి అవకాశాలు ఉంటాయని ఏ.సియస్ చేయమంది. వైష్ణవి ఏ.సి.యస్‌లో జాయిన్ అయింది. సాయంత్రం క్లాసులు, ఆదివారాలు వీలైతే మోహన్‌తో గడపటం, ఆఫీసు పని వీటితో వైష్ణవి బాగ బిజీగా అయిపోయింది.

ఆ రోజు ఆదివారం. మోహన్ ఫ్లాట్‌కి బయలుదేరింది. వెళ్ళేసరికి మోహన్ వంట ప్రయత్నంలో ఉన్నాడు. వైష్ణవి కాస్త సహాయం చేసింది. వంట అయ్యాక ఇద్దరూ టి.వి ముందు కూర్చున్నారు. జి.టి.విలో ఏదో సినిమా వస్తోంది. ఇద్దరూ సినిమాలో లీనం కాలేకపోతున్నారు. మోహన్ ఆమెకి కాస్త చేరువగా జరిగి దగ్గరకి తీసుకున్నాడు. వైష్ణవి అభ్యంతరం చెప్పలేదు.

చాలా పొద్దు పోయాక వైష్ణవి ఇంటికి బయలుదేరుతుంటే ''ఉండిపో'' అన్నాడు మోహన్.



''ఉదయమే ట్యూషన్‌కి వెళ్ళాలి. క్లాసులో చెప్పింది సరిపోవటం లేదు నాకు. ఇక్కడ్నుంచి కష్టం. పుస్తకాలు లేవుగా'' అంటూ వైష్ణవి ఇంటికి బయలుదేరుతుంటే, ''ఉదయం కాస్త త్వరగా లేచి వెళ్ళొచ్చులే ఉండు'' అని ఉంచేశాడు.

వైష్ణవి ఉండిపోయింది.

ఆ రాత్రి పన్నెండు గంటల వేళ అతని చేతివేళ్ళతో ఆడుకుంటూ ''నాకేమైనా అయితే!'' అడిగింది వైష్ణవి.

''ధైర్యవంతురాలివి. నన్ను అడుగుతావేం. నేనే బాధ్యతా తీసుకోను. తీసుకోలేను. పెళ్ళి చేసుకోవటం అసలు నాకు ఇష్టం లేదు'' అన్నాడు మోహన్.

''అబార్షన్ అని వెళ్ళినా ఎవరినైనా తోడు ఉండమంటారే. అలా కూడా ఉండవా.'' ఆరా తీసింది వైష్ణవి.

''చెప్పానుగా. ఆ వ్యవహారంతో నాకే సంబంధం లేదని'' అన్నాడు మోహన్.

''నీ అవసరం నాకేం అక్కర్లేదు. అన్ని వ్యవహారాలు మేం చూసుకోగలం.'' నవ్వుతూ అంది వైష్ణవి.

తెల్లారేవరకు ఉత్సాహంగా ఏవో మాట్లాడుతూనే ఉన్నారిద్దరూ.

*  *  *

ఆరు నెలలు గడిచాయి. మోహన్, వైష్ణవిల మధ్య స్నేహపు సౌరభం పరిమళిస్తూనే ఉంది.

నాలుగు రోజులుగా మోహన్ కనిపించలేదు. ఆఫీసు పనిపై పై ఊరు వెళ్ళలేదు. లీవ్ పెట్టాడు. ఫ్లాట్‌కు వెళ్ళింది వైష్ణవి. అక్కడాలేడు.'ఏమయ్యాడో' అనుకుంటూ తన పనులు తను చేసుకుంటుంటే లావణ్యని అడిగితే అనే ఆలోచన వచ్చింది వైష్ణవికి. హాస్టల్‌కి వెళితే లావణ్య లేదు. 'ఏమయ్యారిద్దరూ' అనుకొంటూ రెండు రోజులు గడిపింది వైష్ణవి. మూడో రోజు ఉదయం మోహన్ ఆఫీసులో కనిపించాడు.

''ఏమయ్యావ్.''

''అమ్మా వాళ్ళదగ్గరకి వెళ్ళాను. సాయంత్రం ఇంటికిరా. మాట్లాడుకుందాం'' అన్నాడు మోహన్.

'మోహన్‌కి ఏమయింది' అనుకొంటూ సాయంత్రం వరకు ఆఫీసులో గడిపి, క్లాసులకి అటెండ్ అయి అక్కడ నుంచి మోహన్ ఇంటికి వెళ్ళింది.

మోహన్ ఆమెకి టీ ఇచ్చి ''లావణ్య తన క్లాస్‌మేట్ వినోద్‌తో కలసి ఉంటుందంట. విషయం తెలిసి పెళ్ళి లేకుండా ఇదేం పద్ధతి అని అమ్మా, నాన్నగారు బాధపడుతున్నారు. పెళ్ళిలేకుండా కలసి ఉండటం ఏమిటో వాళ్ళకి అర్థంకాక ముందు ముందు సమస్యలు వస్తాయని బెంగపడుతున్నారు. లావణ్య తెలివైనది. సమస్యలు వచ్చినా పరిష్కరించుకోగలదనుకో. కలసి బతకాలనుకున్నారు. పెళ్ళి లేనంతమాత్రాన వచ్చిన నష్టం ఏముంది. అమ్మా నాన్నల దగ్గరికి వెళ్ళి కాస్త ధైర్యం చెప్పి వచ్చాను. అనుకోకుండా వెంటనే బయలుదేరాల్సి వచ్చింది'' అన్నాడు మోహన్.

''లావణ్య ఎక్కడుంది.''

''లావణ్య అక్కడికి వచ్చింది. ఇప్పుడు హాస్టల్లో ఉంది. ఇల్లు తీసుకుంటుందట'' అన్నాడు మోహన్.

టీ తాగిన కప్పు కడిగి ట్రేలో పెట్టి ''వెళతాను'' అంది వైష్ణవి.

''లావణ్య చేసిన పని నీకు నచ్చిందా.'' అడిగాడు మోహన్.

''పెళ్ళి తీసుకొచ్చే బంధం ఏంటో నాకు వ్యక్తిగతంగా బాగా తెలుసు మోహన్. మంచి స్నేహం ఉన్న ఇద్దరి వ్యక్తుల మధ్య సహజీవనానికి ఏ బంధం అక్కర్లేదు. లావణ్య నిర్ణయాన్ని మీ పేరెంట్స్ మెల్లగా జీర్ణించుకుంటారేమోలే'' అంది వైష్ణవి.

''ఇవాళ ఉండిపోరాదు ఇక్కడ.'' అడిగాడు మోహన్.

చదువుకోవలసింది ఉన్నా మోహన్‌తో ఆ రోజు ఉండాలని ఉండిపోయింది వైష్ణవి.

*  *  *

ఏ.సి.యస్ ప్రిలిమినరి ఎగ్జామ్స్ బాగ రాసిన సంతోషం వైష్ణవిలో నిండుగా ఉంది. పాస్ అయితే మంచి పార్టీ ఇస్తానన్నాడు మోహన్.

ఓ రోజు ఉదయమే ఇంటికి వచ్చిన వైష్ణవిని చూసి ''గుడ్‌మార్నింగ్'' అన్నాడు మోహన్.

''గుడ్‌మార్నింగ్. నాకు పార్టీ కావాలి'' అంది వైష్ణవి.

''పార్టీనా?''

''ఆఁ.''

''ఎందుకు?'' అడిగాడు మోహన్.

''చెప్పుకో.''

''రిజల్ట్స్ వచ్చాయా? పాస్ అయ్యావా.''

''రిజల్ట్స్ ఇంకా రాలేదు.''

''మరి ఎందుకు.''

**ఆశ్చర్యంగా, సంబరంగా అనిపించేది.**

"చెప్పలేవా" ఊరిస్తూ అడిగింది వైష్ణవి.

"ఊఁహుఁ."

"డవుట్‌గా ఉందని చెప్పానుగా. డాక్టర్ దగ్గరికి వెళ్ళాను. స్కాన్ చేశారు. పాజిటివ్" అంది వైష్ణవి.

"అబార్షన్ చేస్తానన్నారా."

"అబార్షన్ ఏంటి." తెల్లబోతూ అడిగింది వైష్ణవి.

"మరి పార్టీ ఎందుకు. "

"నేను బాగ ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాను. అబార్షన్ చేయించు కోదలచుకోలేదు. బిడ్డని కంటాను." స్పష్టంగా చెప్పింది వైష్ణవి.

"బిడ్డని కంటావా? అదేంటి వైష్ణవి నాకు పెళ్ళి, పిల్లలు, ఈ బంధాలు, బాధ్యతలు ఇష్టం ఉండవని చెపుతూనే ఉన్నానుగా. ప్రొవర్ కేర్ తీసుకోవలసింది. ఇప్పటికేనా మించి పోయింది ఏం లేదు. అబార్షన్ చేయించుకో" అన్నాడు మోహన్.

"అబార్షనా."

"ఏం? తోడు కావాలనుకుంటే లావణ్యానో, వైదేహినో పిలిపించు" అన్నాడు మోహన్. "లేదు మోహన్. పిల్లని కనాలనే ఉంది. అబార్షన్ చేయించుకోవాలని లేదు." స్థిరంగా అంది వైష్ణవి.

"పెళ్ళి చేసుకోవాలని లేదు" అన్నాడు మోహన్.

"నిన్ను ఇప్పుడు పెళ్ళి చేసుకోమని ఎవరు అడిగారు" అంది వైష్ణవి.

"పెళ్ళి లేకుండా అయినా కలసి ఉండటానికి నాకు ఇష్టం లేదని నీకు తెలుసుగా. ఏ బాధ్యతలు, బంధాలు లేకుండా ఉండాలనుకుంటున్నానని నీకు తెలియదా" అన్నాడు మోహన్. "ఉండు."

"మరి పిల్లని కంటానంటావేం."

"అవును కంటాను."

"నీకేమైనా మతిపోయిందా? అన్నిటికి ఊఁ కొడుతూ తిరిగి పిల్లని ఎలా కంటావ్." కాస్త చికాకు మోహన్ స్వరంలో.

"ఎందుకలా చికాకుపడతావ్ మోహన్. కని పెంచే దానిని నేను. పిల్లలు కావాలనుకుంటున్నది నేనే. నిన్ను ఈ బాధ్యత తీసుకోమని నేను అడగటం లేదుగా" అంది వైష్ణవి.

"పిల్లలపై నాకు బాధ్యత లేకుండా ఎలా ఉంటుంది? ఈ పిల్లాడి తండ్రి ఎవరంటే ఏం చెపుతావ్. నా పేరేగా చెపుతావ్." అడిగాడు మోహన్.

"నీకు ఇష్టం లేకపోతే చెప్పను. చెప్పాల్సిన అవసరమూ లేదు" అంది వైష్ణవి.

"నీకు పిల్లలు కనాలని ఉందని ఎప్పుడూ అనలేదేం." అడిగాడు మోహన్.

"మోహన్, పిల్లల కోసమనే నేను నీకు దగ్గర కాలేదు. కొన్నిసార్లు ప్రికాషన్స్ తీసుకున్నా ఇలా అయింది. ఇప్పుడు నాకు కనాలని ఉంది. దీనికి నువ్వెందు కింత గొడవపడుతున్నావో అర్థం కావటం లేదు" అంది వైష్ణవి.

"పిల్లలు కనటం నీ ఇష్టమేనా. పెళ్ళి లేకుండా, మగవాడి అనుమతి లేకుండా పిల్లల్ని కని రేపు ఆ బిడ్డకి తండ్రి ఎవరని చెపుతావ్. నీకు మతిపోయి ఇలాంటి నిర్ణయం తీసుకున్నావ్." కోపంగా అన్నాడు మోహన్.


మోహన్‌లో కోపం, చికాకు ఉన్నాయని, అతనూ ఇలా మాట్లాడగలడని వైష్ణవికి మొదటిసారి తెలిసింది.

"స్త్రీల హక్కులు, స్వేచ్ఛా అంటూ ఇన్నాళ్ళు నువ్వు మాట్లాడిన మాటలు, ఒప్పుకున్న విషయాలు, ఆచరించిన పనులూ అన్నీ మర్చిపోయావా? ఇప్పుడు తీరిగ్గా బిడ్డని కనటానికి నీ అనుమతి కావాలంటున్నావ్. నీ అనుమతి ఎందుకు? నువ్వేమైనా తొమ్మిది నెలలూ మోస్తావా? వేవిళ్ళ బాధలు పడతావా? పుట్టిన పిల్ల పక్క మారుస్తావా? అన్నం తినిపిస్తావా? ఎందుకు నీ అనుమతి." అడిగింది వైష్ణవి.

"అదేం వాదన వైష్ణవి? పిల్లలకి సంబంధించి మా పాత్ర ఏం లేదంటావా? తెలివితక్కువగా మాట్లాడకు" అన్నాడు.

మాట్లాడి మాట్లాడి, మాట్లాడిన మాటలు విని విని విసుగొచ్చేసింది వైష్ణవికి. ఇక ఆపుకోలేక "పిల్లలు కనటంలో మీ పాత్ర పరస్పర సుఖాన్వేషణలో మీకు తెలియకుండానే ముగిసిపోతోంది. అంతమాత్రం చేత పిల్లలపై మీకు సర్వహక్కులు ఇవ్వాలా? మోహన్, నిజమే. పెళ్ళి లేదు. తండ్రితో పని లేదు. మేం పిల్లల్ని కంటానని ఏ స్త్రీ అయినా అంటే ఇలా వాదనకి దిగేవాళ్ళు స్త్రీ గురించి ఏ ఆలోచనా లేని వాళ్ళు. నన్ను ఎంతగానో ప్రోత్సహించావ్. పెళ్ళి చేసుకోనన్న నా చెల్లెలి నిర్ణయాన్ని నీ చెల్లెలి నిర్ణయాన్ని సంతోషంగా ఆమోదించావ్. లావణ్య విషయంలో నీ తల్లితండ్రులతో మాట్లాడావ్. మరి నీ దగ్గరికి వచ్చేసరికి ఇలా మాట్లాడుతున్నావే!" కాస్త ఆశ్చర్యంగా అడిగింది వైష్ణవి.

**"నువ్వు అవునన్నా కాదన్నా, నా నిర్ణయం మారదు."**



"నాకు ఇష్టం లేదు. నువ్వు మొండికేస్తే ఇకనుంచి మనం కలసి ఉండలేం." కఠినంగా అన్నాడు మోహన్.

"నువ్వు అవునన్నా కాదన్నా నా నిర్ణయం మారదు" అంటూ వైష్ణవి అతని ఇంటి నుంచి బయటికి వచ్చింది.

*   *   *

నెల రోజులు గడిచాయి.

ఓ సాయంత్రం వేళ వైష్ణవి ఆఫీసు నుంచి బయటకి వస్తుంటే లావణ్య ఎదురొచ్చింది.

"హాయ్‌ఁ వైష్ణవి. ఎలా ఉన్నావ్? నీ కోసమే వచ్చాను. నీతో మాట్లాడాలి" అంది లావణ్య.

ఈ నెల్లాళ్ళుగా మోహన్ వైష్ణవిని పలకరించలేదు. వైష్ణవి పలకరించే ప్రయత్నమూ చేయలేదు.

ఇద్దరూ దగ్గరున్న రెస్టారెంట్‌కి వెళ్ళారు. టీకి ఆర్డర్ ఇచ్చాక "అన్నయ్య విషయం చెప్పాడు. కంగ్రాట్స్. నీ నిర్ణయం పట్ల నాకే విధమైన అభ్యంతరాలు లేవు. అన్నయ్యకి ఎన్ని విధాల చెప్పినా తన బిడ్డ తండ్రిలేనట్టు పెరగటం భరించలేనంటున్నాడు. ఆ బిడ్డ కోసమేనా తనకి ఇష్టం లేకపోయినా పెళ్ళి చేసుకుందాం అనుకుంటున్నాడు. నీతో చెప్పమన్నాడు" అంది లావణ్య.

వైష్ణవికి నోటమాట రాలేదు. మెల్లగా ఆ షాక్ నుంచి తేరుకొంటూ "లావణ్యా! నేను ప్రెగ్నెంట్ అయితే ఆ వ్యవహారంతో తనకి ఏ విధమైన సంబంధం లేదని మోహన్ మొదట్లోనే చెప్పాడు. అబార్షన్ చేయించుకోవటమో, బిడ్డని కనటమో ఏదైనా నా ఇష్టమే. బిడ్డను కంటాను. పెళ్ళా.... బిడ్డ కోసం పెళ్ళేంటి? పిల్లలు లేరని ఓ మొగుడు వదిలైటానికి సిద్ధపడ్డాడు. పిల్లల కోసం మరో మొగుడా? నాకు పెళ్ళి, మొగుడు వద్దు. నా బిడ్డ నాకు కావాలి. కంటాను. నా నిర్ణయంలో మార్పు లేదు" ఖరాఖండిగా చెప్పేసింది వైష్ణవి.

బిల్ చెల్లించింది వైష్ణవి. బయటకు వస్తూ "ఆల్ ది బెస్ట్ వైష్ణవి. అన్నయ్య నిర్ణయం వలన మన స్నేహంలో మార్పులు ఏం లేవ్. మనిద్దరం స్నేహితులమే." ఆప్యాయంగా వైష్ణవి చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అంది లావణ్య.

"థ్యాంక్‌యూ." సంతోషంగా అంది వైష్ణవి. ■